గుర్రపు డెక్కను దూరంగా తరలించాలి

జేసీబీతో తీసి రోడ్డుపై పోస్తున్న గుర్రపుడెక్క

హనుమకొండ, సెప్టెంబర్ 28 : హనుమకొండ పద్మాక్షి కాలనీలోని పద్మాక్షి గుండం నుంచి తీసిన గుర్రపుడెక్కను దూరంగా తరలించాలని భక్తులు కోరుతున్నారు. కాంట్రాక్టర్ గుండం నుంచి గుర్రపు డెక్క, వ్యర్థాలను జేసీబీతో తీసి అక్కడే రోడ్డుపై పడేస్తున్నారని పూజారులు అంటున్నారు. దుర్వాసనతో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి గుడికి వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పూజారి నాగరాజు పేర్కొన్నారు. తొలగించిన గుర్రపుడెక్కను బల్దియా ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వెంట వెంటనే తరలించడంలేదన్నారు. ఇప్పటికైనా రోడ్డుపై వేసిన చెత్తను తొలగించేందుకు బల్దియా కమిషనర్ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

కాజీపేట మీదుగా తిరుపతికి స్పెషల్ రైళ్లు

కాజీపేట, సెప్టెంబర్ 28 : దసరా, దీపావళి పండుగ ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని కాజీపేట మీదుగా సికింద్రాబాద్– తిరుపతి– సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మధ్య 28 స్పెషల్ రైళ్లను అక్టోబర్, నవంబర్‌లో నడుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. స్పెషల్ రైలు సికింద్రాబాద్ నుంచి అక్టోబర్‌లో 2, 4, 9, 11, 16, 18, 23, 25, 30 తేదీల్లో, నవంబర్‌లో 1, 6, 8, 13, 15 తేదీల్లో, తిరుపతి నుంచి 3, 5, 10, 12, 17, 19, 24, 26, 31 తేదీల్లో, నవంబర్‌లో 2, 7, 9, 14, 16 తేదీల్లో నడుస్తుందన్నారు. 07041 నంబర్‌తో నడిచే స్పెషల్ రైలు ప్రతి బుధ, శుక్రవారాల్లో సికింద్రాబాద్‌లో సాయంత్రం 5.50గంటలకు బయలు దేరి, కాజీపేటకు రాత్రి 07.52 గంటలకు, ఉదయం 8.45 గంటలకు తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లో 07042 నంబర్‌తో ప్రతి గురు, శనివారాల్లో రాత్రి 7.50గంటలకు బయలు దేరి, తెల్లవారుజామున 5.23గంటలకు కాజీపేటకు, ఉదయం 9.40 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుందని తెలిపారు. రాకపోకలలో జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడురు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో ఆగుతుందన్నారు.

వ్యాయామంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు చేస్తున్న డీఎంహెచ్‌వో లలితాదేవి

వరంగల్, సెప్టెంబర్ 28 : ఆరోగ్య సిబ్బంది తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజల్లో శారీరక వ్యాయామం, రక్తపోటు, డయాబెటిస్, సీపీఆర్, ఆహార అలవాట్లపై అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో లలితాదేవి అన్నారు. శనివారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాలు, డీఎంహెచ్‌వో కార్యాలయంలో సిబ్బందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో 94,244 మంది రక్తపోటు, 45,942 మంది డయాబెటిస్, 509 మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు ఇస్కదార్ అహ్మద్, నాగరాజు, రోహిత్, డెమె అశోక్‌రెడ్డి, ఏవో సదానందం, సూపరింటెండెంట్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME
I, ETURI LAXMI NARSIMHA RAO (NEW NAME), PREVIOUSLY CALLED ETURI LAXMI NARASIMHA RAO (OLD NAME) and R/o H.No. 6-4-38, BRAHMANAWADA, HANAMKONDA, HANUMAKONDA 506001, T.G, INDIA AND SOLEMNLY DECLARE.

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

CHANGE OF NAME
★ I, RAVINDAR REDDY POTHIREDDY S/o PAPIREDDY POTIREDDY (New Name), previously called RAVINDER REDDY POTHIREDDY S/o PAPIREDDY POTIREDDY (Old Name), and R/o H.No. 8-2-70/43A, Writer Basthi, Gollagudem, Kothagude, Bhadradri Kothagudem Dist.-507101. T.S., India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, SRI LATHA POTHIREDDY W/o RAVINDAR REDDY POTHIREDDY (New Name), previously called SHRILATA POTIREDDY W/o RAVINDER REDDY POTIREDDY (Old Name), and R/o H.No. 8-2-70/43A, Writer Basthi, Gollagudem, Kothagude, Bhadradri Kothagudem Dist.-507101. T.S., India and solemnly declare.
NTW-000

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-336725-All

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/– ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రేబిస్ నివారణ టీకాలు వేయించాలి

- కలెక్టర్ పీ ప్రావీణ్య
- రేబిస్ వ్యాధి నివారణపై పోస్టర్ ఆవిష్కరణ
- అభివృద్ధి పనులపై సమీక్ష

వడ్డేపల్లిలో రేబిస్ నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, సెప్టెంబర్ 28 : పెంపుడు కుక్కలకు యజమానులు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని హనుమకొండ కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం వడ్డేపల్లిలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో పెంపుడు కుక్కలకు రేబిస్ నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి టీకాలను తప్పనిసరిగా వేయించాలని సూచించారు. వీధి కుక్కలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువైద్యశాలలో లభించే మందుల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కే వెంకటనారాయణ, సహాయ సంచాలకులు శ్రీనివాస్, జంతువుల రోగ నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు నాగమణి, వడ్డేపల్లి పశువైద్య కేంద్ర పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలి

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై డీఈవో వాసంతి, జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగ పద్మజ, ఇతర అధికారులతో కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పనులకు తొలి ప్రాధాన్యతగా పూర్తి చేయాలన్నారు. మన ఊరు–మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనుల్లో చిన్నవి ఉంటే వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. అంగన్‌వాడీ పాఠశాలల్లోని పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీపీఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఆర్ అండ్ బీ ఈఈ సురేశ్‌బాబు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించండి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో జంక్షన్ అభివృద్ధికి ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ ఎల్కతుర్తి జంక్షన్‌తోపాటు వివిధ అభివృద్ధి పనులపై కుడా, రెవెన్యూ, మున్సిపల్, ఆర్టీసీ, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ, అభివృద్ధి పనులకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కుడా, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పరిధిలోని నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూములను సర్వే చేసి నివేదికను త్వరగా అందజేయాలన్నారు. నగరంలో 70కి పైగా ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లపై సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ భూముల సర్వే కొనసాగుతోందని, వాటికి వివరాలతో నివేదికను సమర్పిస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ ఆర్డీవో వెంకటేశ్, కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు పాల్గొన్నారు.

కుక్కలతో జాగ్రత్తగా ఉండాలి

ధర్మసాగర్ / హసన్‌పర్తి: కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని ధర్మసాగర్ పశువైద్యాధికారి భూమయ్య సూచించారు. శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని కుక్కలకు టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ పెంపుడు కుక్కల యజమానులకు పలు సూచనలు చేశారు. కుక్క కరిస్తే వెంటనే టీకా వేయించుకోవాలన్నారు. హసన్‌పర్తి మండలం చింతగట్టులో వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ బింగి సురేశ్ ఆధ్వర్యంలో శనివారం మండల పశు వైద్యాధికారి క్రాంతికుమార్ రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు.

క్రికెట్‌లో జిల్లాలదే పైచేయి

- కుడా ఆధ్వర్యంలో క్రికెట్ అభివృద్ధికి ప్రణాళికలు
- కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కుడా చైర్మన్ వెంట్రామిరెడ్డి

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 28: క్రికెట్‌లో రానున్న రోజుల్లో గ్రామీణ క్రీడాకారులదే పైచేయి అవుతుందని, అందులో వరంగల్ జిల్లా ముందుండాలని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ మొగిలిచర్ల గ్రౌండ్‌లో శనివారం అంతర్ జిల్లాల అండర్–19 ప్రారంభమయ్యాయి. వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల జట్ల మధ్య జరిగే మ్యాచ్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలు అక్టోబర్ 5 వరకు జరగనున్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో కుడా ఆధ్వర్యంలో క్రికెట్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్ – మహబూనగర్ జిల్లాల జట్ల మధ్య మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్ నగర్ జట్టు 34.5ఓవర్లు ఎదుర్కొని, అహ్మద్ 38 పరుగులతో కలిపి మొత్తం 121పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. వరంగల్ బౌలింగ్‌లో లక్ష్మణ్ 5 వికెట్లు తీయగా, ఆదిత్య 2 వికెట్లతో రాణించారు. బదులుగా రెండో ఇన్నింగ్‌లో వరంగల్ జట్టు 122 పరుగుల లక్ష ఛేదనలో విఫలమైన వరంగల్ జట్టు కేవలం 29.4 ఓవర్లు ఎదుర్కొని 87 పరుగులు చేసి 34 పరుగుల తేడా తో ఓటమి చెందింది. మహబూబ్‌నగర్ బౌలర్ ముకేత్ 3 వికెట్లు, అహ్మద్ 2 వికెట్లతో రాణించి జట్టు విజయాన్ని శాసించారు. వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బస్వరాజు ఉపేందర్, ఉపాధ్యక్షుడు ఖాజా, కార్యవర్గ సభ్యులు తోట రాము, మటెడ కుమార్, మాజీ కార్యదర్శి మార్నేని ఉదయభానురావు, జిల్లా బాధ్యులు బండారి ప్రభాకర్, రామకృష్ణ, గ్రౌండ్ ఇన్‌చార్జి అభినవ వినయ్‌కుమార్ పాల్గొన్నారు. కోమటిపల్లిలోని ఫోర్ట్ క్లబ్ క్రికెట్ క్రీడా మైదానంలో పూల్–ఏ విభాగంలో మెదక్– నల్గొండ జిల్లా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మెదక్ జట్టు నిర్ణీత 43ఓవర్లకు 21.2 మాత్ర మే ఎదుర్కొని 53 పరుగులకు ఆలౌటైంది. నల్గొండ బౌలర్లు శ్రీకర్ 4వికెట్లు, విష్ణువర్ధన్ 3 వికెట్లు, ఆదిత్య 2 వికెట్లు తీసి మెదక్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చారు. కాగా 54 పరుగుల స్వల్ప లక్ష ఛేదనకు బ్యాటింగ్ చేసిన నల్గొండ జట్టు ఆల్‌రౌండర్ విష్ణువర్ధన్ బ్యాటింగ్‌లోను రాణించి 3 సిక్స్, 3 ఫోర్స్ సాయంతో 37 పరుగులు చేసి జట్టును 13.3 ఓవర్లలోనే 5వికెట్లు కోల్పోయి విజయ లక్ష్యాన్ని ఛేదించింది.

బల్దియా ఆదాయం పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, సెప్టెంబర్ 28 : బల్దియా ఆదాయం పెంచడంపై ప్రత్యేక దృష్టిసారించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో భువన్ యాప్‌లో సర్వే డేటా నమోదు పురోగతిపై నిర్వహించారు. సర్వే నమోదుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆర్ఐలు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌లో బల్దియా పరిధిలోని 66 డివిజన్ల అసెస్మెంట్ల సమాచారం నమోదు చేశామన్నారు. 2007లో ప్రభుత్వ గెజిట్ ప్రకారం అసెస్మెంట్ల సమాచార నమోదు చేపట్టి బల్ది యా ఆదాయం పెంచాలన్నారు. ఆర్ఐలు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి సర్వే వివరాలు యాప్‌లో సరిగ్గా నమోదు అవుతున్నాయా అని పరిశీలించాలన్నారు. ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో 2,979 అసెస్మెంట్ దరఖాస్తుల వివరాలు సీజీజీతో యాప్‌లో సరిపోలడం లేదన్నారు. వాటిపై సర్వే చేసి పీటీఎం నంబర్ల ద్వారా ధ్రువీకరించి డిప్యూటీ కమిషనర్లతో ఎడిట్ చేయించాలన్నారు. అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్‌వోలు యూసుఫొద్దీన్, శ్రీనివాస్, షహజాదీ బేగం, ఐటీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 28 : ఎల్కతుర్తిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మణ్‌నాయక్ చెప్పారు. ఉదయం 10 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

శాయంపేట చేనేత సంఘంపై ఆడిట్ జరిపిస్తా

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట, సెప్టెంబర్ 28 : శాయంపేట చేనేత సహకార సంఘంపై ఆరోపణలు వస్తున్నందున ఆడిట్ చేయిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. చేనేత సహకార సంఘం 64వ వార్షిక మహాసభ చైర్మన్ మామిడి శంకర్‌లింగం అధ్యక్షతన జరిగింది. సంఘంలో అవినీతి జరిగిందని పలువురు ఎమ్మె ల్యే దృష్టికి తీసుకెళ్లారు. చేనేత జౌళిశాఖ అధికారులు హాజరు కాకపోవడంతో ఏడీతో ఫోన్‌లో మాట్లాడి ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ 600మందికిపైగా ఉన్న సంఘంలోని సభ్యులు 250 మందికి తగ్గడానికి కారణమేంటని ప్రశ్నించారు. సంఘంలో ఎన్నికలను నెలలోపే జరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు. సంఘంలోని వస్త్రాలను తక్షణమే కొనుగోలు చేయించి బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు విస్తరణలో పోయిన ఇండ్ల లబ్ధిదారులకు దసరాకు జీవో ఇస్తామన్నారు. సంఘం డైరెక్టర్లు బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, దిడ్డి ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, బాసాని లక్ష్మీనారాయణ, చల్లా చక్రపాణి, దూదిపాల బుచ్చిరెడ్డి, బాసాని రవి, శాంత, మేనేజర్ రాము పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి

శాయంపేట, సెప్టెంబర్ 28 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లోను బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని అప్పయ్యపల్లి, నేరేడుపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో శనివారం పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించారు. నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, అరికిల్ల ప్రసాద్, కొమ్ముల శివ, శ్యాంసుందర్‌రెడ్డి, మారెపల్లి మోహన్, కరుణ్ బాబు పాల్గొన్నారు.

వివాహితపై అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యకిపై కేసు

ఆత్మకూరు, సెప్టెంబర్ 28 : మండలంలోని అక్కంపేటకు చెందిన వివాహితపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడగా పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 24న వివాహిత ఒంటరిగా ఉండగా, కడుదల చిరంజీవి ఇంట్లోకి వచ్చి లైంగిక దాడికి యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. అప్పటి నుంచి ఆమెను చంపుతా అంటూ బెదిరిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

పీడీఎస్‌యూ 50 ఏళ్ల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 28 : కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో శనివారం కేయూ పరిపాలనభవనం ఎదుట పీడీఎస్‌యూ 50 వసంతాల పోస్టర్స్ ఆవిష్కరించారు. కేయూ ప్రొఫెసర్ ఈసం నారాయణ, బార్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తీగల జీవన్‌కుమార్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బాదావత్ రాజు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. పీడీఎస్‌యూ పోరాటంలో జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కోల శంకర్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, సాంబయ్య అమరులయ్యారని తెలిపారు. పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు, అడ్వకేట్ మహమ్మద్ నబి, అక్షరశక్తి సీఈఓ ముల్క రవి, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాంబ, సహాయ కార్యదర్శి మిశ్రిన్ సుల్తానా, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రంజిత్, కేయూ అధ్యక్షుడు గణేశ్, ప్రధాన కార్యదర్శి మహేశ్, అర్జున్, వంశీ, డానియల్, పవన్, యుగేందర్ పాల్గొన్నారు.

2న ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 28 : రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో 2న హనుమకొండలోని కేఎల్ఎన్ రెడ్డి కాలనీలోని తుషార హైస్కూల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు, వివరాలకు నిర్వహణ కార్యదర్శి కన్నా, చెస్ కోచ్ 9059522986 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

బతుకమ్మ వేడుకల్లో రిజిస్ట్రార్ మల్లారెడ్డి, మహిళా ఉద్యోగులు, విద్యార్థులు

కేయూలో బతుకమ్మ వేడుకలు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 28 : కాకతీయ విశ్వవిద్యాలయంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. యూనివర్సిటీలోని పలు విభాగాల్లో మహిళా ఉద్యోగులు, విద్యార్థులు బతుకమ్మలను పేర్చి ఆడి–పాడారు. ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పాలక మండలి సభ్యుడు చిర్ర రాజు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి పెద్ది స్వప్న హాజరయ్యారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు

పరకాల/దామెర/ధర్మసాగర్, సెప్టెంబర్ 28 : రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపికయ్యారు. ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర స్థాయి క్రీడల ఎంపిక హనుమకొండలోని సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్‌లో జరగ్గా పరకాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన తేజస్విని, అనూష రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరిని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అభినందించారు. దామెరలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీల ముగింపు సమావేశానికి ఎంఈవో రాజేశ్‌కుమార్ హాజరయ్యా రు. ధర్మసాగర్ జడ్పీఎస్ఎస్ విద్యార్థులు లక్ష్మి, శ్వేత, అభినవ, వర్షిణి, నికిత, రవళి, సాయిచరణ్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపియ్యారని హెచ్ఎం బత్తిని రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్ వైదంషెట్టి రమేశ్ పేర్కొన్నారు.

దామెర : విజేత జట్లను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పరకాల : అభినందిస్తున్న ఎంపీడీవో

ధర్మసాగర్ : రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

పీఏసీఎస్ సీఈవో రాజమోహన్ సస్పెన్షన్

తీర్మానం చేసిన శాయంపేట పాలకవర్గం

శాయంపేట, సెప్టెంబర్ 28 : శాయంపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో గుర్రం రాజమోహన్ సస్పెండ్ చేయాలని శనివారం తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపినట్లు డైరెక్టర్లు తెలిపారు. డీసీవో నీరజ రెండు రోజుల క్రితం పీఏసీఎస్ సీఈవో రాజమోహన్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించి సహకార చట్టంలోని సెక్షన్ 59(2) ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, పాలకవర్గం అతడిని సస్పెండ్ చేస్తూ తీర్మానం చేసి పంపించాలని సర్క్యులర్ జారీ చేశారు. ఈ క్రమంలో సంఘంలో చైర్మన్, పది మంది డైరెక్టర్లు హాజరై సీఈవో రాజమోహన్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు చెప్పారు. అయితే తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సీఈవో సస్పెన్షన్ కొనసాగుతుందని డీసీవో పేర్కొన్నారు. 1,269 సభ్యుల ఖాతాలను పూర్తిగా తనిఖీ చేస్తామని, బాధ్యులపై చర్యలుంటాయని చెప్పారు.

అక్కంపేటలో పల్లె దవాఖానకు గ్రీన్ సిగ్నల్

డీఎంహెచ్ఓకు మంత్రి లెటర్‌ను అందజేస్తున్న హైమావతి

ఆత్మకూరు, సెప్టెంబర్ 28: ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్వగ్రామం అక్కంపేటలో పల్లె దవాఖాన ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. మంత్రి దామోదర్ రాజానర్సింహ, కలెక్టర్ ప్రావీణ్య ఎండార్స్‌మెంట్ చేసిన లెటర్‌ను శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవికి తెలంగాణ విశ్వకర్మ–విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం మహిళా ప్రచార కార్యదర్శి ఓదెల హైమవతి అందజేశారు.

విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి

ఐనవోలు, సెప్టెంబర్ 28 : విద్యుత్ షాక్‌లో కాడెద్దు మృతిచెందింది. ఒంటిమామిడిపల్లిలోని తన వ్యవసాయ భూమిలో మక్కజొన్న విత్తనాలు వేయడానికి కొత్తూరి కొమురయ్య కాడెద్దులతో అరక తోలుతున్నాడు. అతడి వ్యవసాయ భూమిని అనుకొని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్ పక్క నుంచి వెళ్లగా షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. కాగా, ట్రాన్స్‌ఫార్మర్ భూమికి అనుకుని ఉందని, పైకి లేపాలని పలుమార్లు విద్యుత్ అధికారులతో మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. కాడెద్దు మృత్యువాత పడడానికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించాడు. కాడెద్దు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అవగాహన కల్పిస్తున్న అధికారులు

వేలేరు, సెప్టెంబర్ 28 : పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఆర్డీవో నాగపద్మజ విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం వేలేరులోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ హెచ్ కొమి, పాఠశాల ఎస్‌వో స్రవంతి, ఎంపీవో విమల, ఏపీవో విజయ పాల్గొన్నారు.

వైద్యం వికటించి నవజాత శిశువు మృతి

డాక్టర్ నిర్లక్ష్యమే అని బంధువుల ఆరోపణ

పరకాల, సెప్టెంబర్ 28 : వైద్యం వికటించి రెండు రోజుల నవజాత శిశువు మృతిచెందిన ఘటన పరకాల పట్టణంలో శనివారం జరిగింది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూరాబాద్ మండలం సింగాపురం గ్రామానికి చెందిన గర్భిణి వొజ్జ శైలజను కాన్పు కోసం పరకాలలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా శుక్రవారం మగ బిడ్డకు జన్మనిచ్చింది. పిల్లల డాక్టర్ బాబును పరీక్షించి బాబు ఆరోగ్యంగా ఉన్నాడని పేర్కొన్నట్లు శైలజ తల్లి రమ చెప్పింది. శనివారం నవజాత శివువుకు టీకాలు వేయించేందుకు పిల్లల డాక్టర్‌కు చెందిన వినయ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. రెండు రోజుల బాబుకు డాక్టర్ ఇంజిక్షన్‌లు వేయగా వికటించి మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు.

స్వచ్ఛతా హీ సేవా ముగ్గుల పోటీలు

దామెర, సెప్టెంబర్ 28 : మండల కేంద్రంలో స్వచ్ఛతాహీ సేవలో భాగంగా ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. స్వచ్ఛతాహీ సేవలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మహిళలు ఎస్‌బీఎం రంగోళిలో వేసిన ముగ్గులు ప్రజలను విశేషంగా ఆకర్షించాయన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రంగాచారి, ఏపీవో శారద, ఏపీఎం జాన్సీ, పంచాయతీ కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారు.

కళా ఉత్సవ్ పోటీల్లో జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక

ఐనవోలు, సెప్టెంబర్ 28 : కళా ఉత్సవ్ జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో ఆనందం తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీబీలో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. మనోజ్ఞ, హర్షిణి, యశ్వంత్, ఎండీ రహమాన్, మేఘన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికయ్యారు. కాంపెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, కేజీబీవీ ఇన్‌చార్జి ఎస్‌వో సత్యవాణి, ఉపాధ్యాయులు విజయ్‌భాస్కర్, స్వప్న పాల్గొన్నారు.

వయోవృద్ధుల పోషణ, సంరక్షణపై అవగాహన

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 28 : అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి 'వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై గ్రామపంచాయతీ సెక్రటరీలు, అంగన్‌వాడీ టీచర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. హసన్‌పర్తిలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళా సాధికారత కేంద్రం మిషన్ కో ఆర్డినేటర్ కల్యాణి వారికి వివరించారు. జిల్లా సంక్షేమాధికారి రాజామణి, ఎంపీడీవో ప్రవీణ్, సూపర్‌వైజర్ శిరీష, అనురాగ్ సొసైటీ నిర్వాహకురాలు అనితారెడ్డి, సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దామెర నర్సయ్య, ఆర్టీసీ రిటైర్డ్ అసోసియేషన్ అధ్యక్షుడు సమ్మయ్య, పీఎల్ఎన్ రావు, ఎఫ్ఆర్వో రవికృష్ణ, జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత పాల్గొన్నారు.

ఎన్ఏఎస్ఎఫ్‌సీవోబీ వార్షిక సమావేశంలో మార్నేని హాజరు

సమావేశంలో పాల్గొన్న మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ, సెప్టెంబర్ 28 : గోవాలోని పనాజీ సిటీలో జరిగిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో–ఆపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్ (ఎన్ఏఎస్ఎఫ్‌సీవోబీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరయ్యారు. సమావేశంలో కర్ణాటక, గోవా రాష్ట్రాల కో ఆపరేటివ్ మంత్రులు పాల్గొన్నారు.